# 1

# ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం
# (Formation of A.P.)

- పూర్వం కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు మద్రాసు రాష్ట్రంలో భాగంగా ఉండేవి.
- 1946లో కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో భాషా, సంస్కృతుల ఆధారంగా భారతదేశంలోని రాష్ట్రాలన్నింటిని పునర్వ్యవస్థీకరిస్తామని ప్రకటించింది.
- 1947 నవంబర్ 27న భాషా ప్రయుక్త రాష్ట్రాల సూత్రాన్ని తమ ప్రభుత్వం అంగీకరించిందని అప్పటి ప్రధానమంత్రి అయిన జవహార్‌లాల్ నెహ్రూ ప్రకటించాడు.
- 1948 జూన్ 17న భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును పరిశీలించడానికి రాజ్యాంగ పరిషత్తు ఒక కమీషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమీషన్‌కు S.K. థార్ ను అధ్యక్షునిగా నియమించింది.
- 1948 డిసెంబర్ 10న **థార్ కమీషన్** తన నివేదికను సమర్పించింది. కేవలం భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పాటు చేయనవసరంలేదని ఈ కమీషన్ అభిప్రాయపడింది. ఈ నివేదికతో ఆంధ్రదేశంలో తీవ్రమైన అలజడులు చెలరేగాయి.
- ఈ పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం 1948 డిసెంబర్‌లో ఒక **త్రిసభ్య సంఘం**ను ఏర్పాటు చేసింది. ఈ సంఘంలోని సభ్యులు జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్య. ఇది JVP కమిటీ గా ప్రసిద్ధి చెందింది.
- 1949 ఏప్రిల్‌లో JVP కమిటీ తన నివేదికను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి సమర్పించింది. ఆంధ్రులు మద్రాసు నగరాన్ని వదులుకుంటే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు ఎటువంటి ఆటంకం లేదని చెప్పింది.
- JVP నివేదికను తమిళనాడు కాంగ్రెస్ కమిటీ మరియు మద్రాసు రాష్ట్రప్రభుత్వం రెండూ అంగీకరించాయి.
- మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయడం కోసం అప్పటి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన కుమారరాజా అధ్యక్షతన ఒక **విభజన సంఘం (పార్టీషన్ కమిటీ)**ను ఏర్పరిచింది.
- ఈ విభజన సంఘంలో ఆంధ్రేతర ప్రాంతాలకు భక్త వత్సలం, టి.టి.కృష్ణమాచారి, మాధవ మీనన్ ప్రాతినిధ్యం వహించారు.
- విభజన సంఘంలో ఒక సభ్యుడైన ప్రకాశం పంతులు ఆంధ్రరాష్ట్రం యొక్క రాజధాని, హైకోర్టు ఏర్పడే వరకు పరిపాలనా కార్యక్రమాలు అన్నీ మద్రాసు నగరంలోనే నిర్వహించాలని భావించాడు. ఈ ప్రతిపాదనతో ఆంధ్రేతర ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించిన సభ్యులు అంగీకరించలేదు. దీనితో భారత ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర విషయాన్ని పక్కకు పెట్టింది.

Scanned by CamScanner

- గొల్లపుడి సీతారామ శాస్త్రి గుంటూరులో 1951 ఆగస్టు15 నుండి సెప్టెంబర్ 20 వరకు 35 రోజులపాటు నిరాహారదీక్ష చేశాడు. తరువాత వినోభాభావే సలహాతో ఈ దీక్షను విరమించాడు.
- నెల్లూరు జిల్లాకు చెందిన పొట్టిశ్రీరాములు 1952 అక్టోబర్ 19 నుండి మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ 1952 డిసెంబర్ 15న మరణించాడు. (58 రోజులు చేశాడు)
- 1952 డిసెంబర్ 19న మద్రాసు నగరాన్ని మినహాయించి వివాదాస్పదం కాని తెలుగు జిల్లాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని నెహ్రూ పార్లమెంట్‌లో ప్రకటించాడు.
- కాంగ్రెస్ ప్రభుత్వం 1952 డిసెంబర్ 26న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉత్పన్నమయ్యే సమస్యలను పరిశీలించమని కైలాసనాథ వాంచూ కమిటీని నియమించింది. ఈ కమిటీ 1953 ఫిబ్రవరి 7న నివేదికను సమర్పించింది.
- 1953 మార్చి 25న ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని నెహ్రూ ప్రకటించాడు.
- **1953 అక్టోబర్ 1**న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది.
- శ్రీభాగ్ ఒడంబడిక ప్రకారం ఆంధ్రరాష్ట్ర రాజధాని **కర్నూలు** అయింది. హైకోర్టును **గుంటూరులో** ఏర్పాటు చేశారు.
- ఈ ఆంధ్ర రాష్ట్రంలో గల జిల్లాలు - 11

  1. శ్రీకాకుళం 2. విశాఖపట్నం 3. తూర్పు గోదావరి 4. పశ్చిమ గోదావరి 5. గుంటూరు 6. కృష్ణా 7. నెల్లూరు 8. చిత్తూరు 9. కడప 10. అనంతపురం 11. కర్నూలు
- ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి - **టంగుటూరి ప్రకాశం పంతులు**
- ఆంధ్ర రాష్ట్ర మొదటి ఉప ముఖ్యమంత్రి - **నీలం సంజీవరెడ్డి**
- ఆంధ్ర రాష్ట్ర మొదటి గవర్నర్ - **చందూలాల్ మాధవ్ త్రివేది**
- ఆంధ్ర రాష్ట్ర మొదటి శాసన సభ స్పీకర్ - **నల్లపాటి వెంకటరామయ్య చౌదరి**
- ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి - **కోకా సుబ్బారావు**
- 1953 డిసెంబర్ 22న భారతదేశంలో రాష్ట్రాలను పునర్విభజించడానికి నెహ్రూ ప్రభుత్వం **రాష్ట్రాల పునర్విభజన సంఘం (States Re-organisation Commission)** ను ప్రకటించింది. ఈ సంఘానికి సయ్యద్ ఫజల్ అలీని అధ్యక్షునిగా నియమించింది.
- ఈ సంఘం ఆంధ్ర రాష్ట్రాన్ని, హైదరాబాద్ రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాన్ని కలిపి విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసి తన నివేదికను 1955 సెప్టెంబర్ 30న సమర్పించింది.
- విశాలాంధ్ర ఏర్పాటుకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మొదటినుండే ఆశాభావంతో ఉండగా, హైదరాబాద్ రాష్ట్ర తెలుగు ప్రజలు (తెలంగాణా ప్రాంతం వారు) ఆందోళన చెందారు.

Scanned by CamScanner

- ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య అభిప్రాయ భేదాలను తొలగించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రాంతాల నాయకులను **1956 ఫిబ్రవరి 20** న ఢిల్లీలో సమావేశపరిచింది. దీనినే పెద్ద **మనషుల ఒప్పందంగా** వ్యవహరించారు. ఈ ఒప్పందంలో తెలంగాణా ప్రాంతానికి కొన్ని రక్షణలు కల్పించారు.
- ఫలితంగా **1956 నవంబర్ 1**న ఆంధ్ర రాష్ట్రం, తెలంగాణా ప్రాంతం కలిపి ఆంధ్రప్రదేశ్ అవతరించింది. రాజధానిగా హైదరాబాద్‌ను నిర్ణయించారు. హైకోర్టును కూడా హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేశారు.
- ఆంధ్ర రాష్ట్రంలోని 11 జిల్లాలు, తెలంగాణా ప్రాంతంలోని 9 జిల్లాలు కలిపి 20 జిల్లాలతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది.
- ఆంధ్రప్రదేశ్ ఏర్పడేనాటికి తెలంగాణా ప్రాంతంలో గల జిల్లాలు :

| | | |
|---|---|---|
| 1. ఆదిలాబాద్ | 2. నిజామాబాద్ | 3. కరీంనగర్ |
| 4. వరంగల్ | 5. ఖమ్మం | 6. హైదరాబాద్ |
| 7. నల్గొండ | 8. మెదక్ | 9. మహబూబ్‌నగర్ |

- 1970 ఫిబ్రవరి 2న **ఒంగోలు జిల్లా** ఏర్పడింది. దీనిని గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలతో ఏర్పాటు చేశారు. 1972 మే 12న దీని పేరును **ప్రకాశం జిల్లా**గా మార్చారు.
- 1978 ఆగస్టు 15న **రంగారెడ్డి జిల్లా** ఏర్పడింది. దీనిని హైదరాబాద్ జిల్లానుండి ఏర్పాటు చేశారు.
- 1979 జూన్ 1న **విజయనగరం జిల్లా** ఏర్పడింది. దీనిని శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని కొన్ని ప్రాంతాలతో ఏర్పాటు చేశారు.
- ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి – **నీలం సంజీవరెడ్డి**
- ఆంధ్రప్రదేశ్ మొదటి ఉప ముఖ్యమంత్రి – **కొండా వెంకట రంగారెడ్డి**
- ఆంధ్రప్రదేశ్ మొదటి గవర్నర్ – **చందూలాల్ మాధవ త్రివేది**
- ఆంధ్రప్రదేశ్ మొదటి శాసన సభ స్పీకర్ – **అయ్యదేవర కాళేశ్వరరావు**
- ఆంధ్రప్రదేశ్ మొదటి శాసన మండలి ఛైర్మన్ – **మాడపాటి హనుమంతరావు**
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి – **కోకా సుబ్బారావు**

**NOTE:** ఆంధ్రప్రదేశ్‌లో **1958 జూలై 1**న శాసన మండలి ఏర్పడింది.

- **2008 జూన్ 4**న నెల్లూరు జిల్లా పేరును శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా (SPSR Nellore) గా మార్చారు.
- **2010 జూలై 8**న కడప జిల్లా పేరును వై.ఎస్.ఆర్. కడప జిల్లాగా మార్చారు.
- ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన: 1954 నవంబర్ 16 – 1955 మార్చి 27.

Scanned by CamScanner

- ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన:
  1. 1973 జనవరి 18 - 1973 డిసెంబర్ 10.
  2. 2014 మార్చి 1 - 2014 జూన్ 7.
- 1969 జనవరిలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం ఉద్యమం ఆరంభమయింది. ఇది 1969 అక్టోబర్ వరకూ కొనసాగింది.
- 1972 డిసెంబర్‌లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం **జై ఆంధ్రా ఉద్యమం** ఆరంభమయింది. ఇది 1973 అక్టోబర్ వరకూ కొనసాగింది.
- 2009 నవంబర్ 29న కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారి నిరాహార దీక్షతో తిరిగి తెలంగాణా ఉద్యమం ప్రారంభం అయింది.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం-2014కు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ 2014 మార్చి 1న ఆమోదం తెలిపారు. కానీ ఈ చట్టం 2014 జూన్ 2 నుండి అమలులోకి వచ్చింది. ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణా ఆవిర్భవించింది.
- 2014 జూన్ 8న చంద్రబాబు నాయుడుగారు ప్రమాణ స్వీకారం చేయడంతో నవ్యాంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడింది. కానీ నవంబర్ 1వ తేదీనే **ఆంధ్రప్రదేశ్ అవిర్భావ దినోత్సవం** జరుపుకుంటున్నాము.
- నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అయిన **అమరావతి**ని గుంటూరు జిల్లాలోని తుళ్ళూరు మండలం, తాడేపల్లి మండలం, మంగళగిరి మండలాలలో నిర్మిస్తున్నారు.

## ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ పరిపాలన

| | |
|---|---|
| గవర్నర్ | - **ఇ.ఎస్.ఎల్.నరసింహన్** (తెలుగు రాష్ట్రాల గవర్నర్) |
| ముఖ్యమంత్రి | - **నారా చంద్రబాబునాయుడు** |
| ఉప ముఖ్యమంత్రులు | - **కె.ఇ. కృష్ణమూర్తి, నిమ్మకాయల చిన రాజప్ప** |
| శాసన సభ స్పీకర్ | - **కోడెల శివ ప్రసాద్ రావు** |
| శాసన సభ డిప్యూటీ స్పీకర్ | - **మండలి బుద్ధ ప్రసాద్** |
| శాసన మండలి ఛైర్మన్ | - **ఎ. చక్రపాణి** |
| శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ | - **సతీష్ కుమార్ రెడ్డి** |
| శాసనసభా నాయకుడు | - **నారా చంద్రబాబునాయుడు** |
| శాసన సభ ప్రతిపక్ష నాయకుడు | - **వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి** |
| శాసన మండలి నాయకుడు | - **యనమల రామకృష్ణుడు** |
| శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు | - **సి. రామచంద్రయ్య** |

Scanned by CamScanner

## ఆంధ్రప్రదేశ్- పరిపాలనా విభాగాలు

**2011 జనాభా లెక్కల ప్రకారం:**

| | | |
|---|---|---|
| రెవెన్యూ డివిజన్ | : | **49** |
| రెవెన్యూ మండలాలు | : | **670** |
| రెవెన్యూ గ్రామాలు | : | **17,398** |
| గ్రామ పంచాయితీలు | : | **12,918** |
| మున్సిపల్ కార్పోరేషన్లు | : | **13** |
| మున్సిపాలిటీలు+నగర పంచాయితీలు | : | **97** |
| చట్టబద్ధమైన పట్టణాలు | : | **83** |
| జనాభా పట్టణాలు | : | **112** |

**NOTE:** AP CRDA ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో గల పట్టణాల సంఖ్య - **195**

## జిల్లాలవారీగా పరిపాలనా విభాగాలు

| జిల్లాలు | రెవెన్యూ డివిజన్ల సంఖ్య | మండలాల సంఖ్య |
|---|---|---|
| శ్రీకాకుళం | 03 | 38 |
| విజయనగరం | 02 | 34 |
| విశాఖపట్నం | 04 | 43 |
| తూర్పు గోదావరి | 06 | 64 |
| పశ్చిమ గోదావరి | 04 | 48 |
| కృష్ణా | 04 | 50 |
| గుంటూరు | 04 | 57 |
| ప్రకాశం | 03 | 56 |
| SPSR నెల్లూరు | 05 | 46 |
| YSR కడప | 03 | 51 |
| చిత్తూరు | 03 | 66 |
| కర్నూలు | 03 | 54 |
| అనంతపురం | 05 | 63 |
| | **49** | **670** |

Scanned by CamScanner

## ఆంధ్రప్రదేశ్ - ప్రజాప్రతినిధులు

| | | |
|---|---|---|
| లోక్‌సభ సభ్యుల సంఖ్య | : | **25** |
| రాజ్యసభ సభ్యుల సంఖ్య | : | **11** |
| శాసనసభ సభ్యుల సంఖ్య | : | **175.1** |
| శాసనమండలి సభ్యుల సంఖ్య | : | **58** |
| MPTC సభ్యుల సంఖ్య | : | **10,092** |
| మండల ప్రజాపరిషత్‌ల సంఖ్య | : | **640** |
| ZPTC సభ్యుల సంఖ్య | : | **653** |
| జిల్లా ప్రజాపరిషత్‌ల సంఖ్య | : | **13** |

## ఆంధ్రప్రదేశ్ అధికార చిహ్నాలు

| | | |
|---|---|---|
| రాష్ట్రముద్ర | - | పూర్ణకుంభం |
| రాష్ట్ర గేయం | - | మా తెలుగు తల్లికి మల్లెపూదండ |
| రాష్ట్ర నాట్యం | - | కూచిపూడి |
| రాష్ట్ర భాష | - | తెలుగు |
| రాష్ట్ర వృక్షం | - | వేపచెట్టు (అజాడిరక్టా ఇండికా) |
| రాష్ట్ర జంతువు | - | కృష్ణజింక (అంటిలోప్ సెర్వికాప్రా) |
| రాష్ట్ర పుష్పం | - | కలువ (నింఫియా టెడిజెరా) |
| రాష్ట్ర పక్షి | - | పాలపిట్ట (కొరాషియస్ బెంగాలెన్సిస్) |
| రాష్ట్ర ఫలం | - | మామిడి (మాంజిఫెరా ఇండికా) |
| రాష్ట్ర క్రీడ | - | కబడ్డీ |
| అధికార మాసపత్రిక | - | ఆంధ్రప్రదేశ్ |
| అధికార వార్తా ఛానెల్ | - | సప్తగిరి |

**NOTE:**

- 2015 సెప్టెంబర్ 27న సప్తగిరి వార్తా ఛానెల్‌ను విజయవాడలోని దూరదర్శన్ కేంద్రం నుండి ప్రారంభించారు.
- ఈ కార్యక్రమంలో విజయవాడలోని ఆల్ ఇండియా రేడియో భవనం పేరును **పింగళి వెంకయ్య భవనంగా** పేరు మార్చారు.
- 2015 డిసెంబర్ 22న రాజమండ్రి పేరును **రాజమహేంద్రవరంగా** మార్చారు.

Scanned by CamScanner

- సప్తగిరి ప్రధాన కార్యాలయం గల ప్రదేశం – విజయవాడ

**తెలుగు భాషా దినోత్సవం**

- వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు – గిడుగు రామ్మూర్తి
- ఈయన జయంతి అయిన ఆగస్టు 29వ తేదీని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారు.
- గిడుగు రామ్మూర్తి రచించిన గ్రంథం – కళింగ చరిత్ర, బిరుదు: కైజర్–ఇ–హింద్

**ప్రపంచ తెలుగు మహాసభలు**

| తెలుగు మహాసభ | జరిగిన ప్రదేశం | జరిగిన సంవత్సరం |
|---|---|---|
| I | హైదరాబాద్ | 1975 |
| II | కౌలాలంపూర్ (మలేషియా) | 1981 |
| III | మారిషస్ | 1990 |
| IV | తిరుపతి | 2012 |

- **మా తెలుగు తల్లికి మల్లెపూదండ** పాటను మొదటి తెలుగు మహాసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతంగా ప్రకటించారు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవాలుగా ప్రకటించిన రోజులు

| | |
|---|---|
| ఫిబ్రవరి 14 | – దామోదరం సంజీవయ్య జయంతి |
| మే 15 | – సర్ ఆర్థర్ కాటన్ జయంతి |
| జూలై 4 | – అల్లూరి సీతారామరాజు జయంతి |
| ఆగస్టు 16 | – గౌతు లచ్చన్న జయంతి |
| ఆగస్టు 23 | – టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి |
| సెప్టెంబర్ 21 | – గురజాడ అప్పారావు జయంతి |
| డిసెంబర్ 4 | – ఘంటశాల వెంకటేశ్వరరావు జయంతి |

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగలగా ప్రకటించినవి
  1. రొట్టెల పండుగ – నెల్లూరులోని బారా షహీద్ దర్గా వద్ద ప్రతీ సంవత్సరం దశరా తరువాత జరుపుతారు.
  2. కోటప్ప కొండ తిరునాల – గుంటూరు జిల్లాలోని కోటప్పకొండ వద్ద ప్రతీ సంవత్సరం ఫిబ్రవరిలో జరుపుతారు.
  3. రంజాన్ పండుగ


Scanned by CamScanner

# 2 నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి

- ఆంధ్రదేశాన్ని ఏకీకృతం చేసి పాలించిన మొదటి పాలకులు **శాతవాహనులు.**
- శాతవాహనుల రాజు అయిన **వాశిష్టీపుత్ర పులోమావి** తన రాజధానిని ప్రతిష్ఠానపురం (మహారాష్ట్ర) నుండి అమరావతికి మార్చినట్లుగా చెప్పబడుతోంది.
- అమరావతికి గల పూర్వపు పేర్లు **ధరణికోట, ధాన్య కటకం**
- 1790లలో గుంటూరులోని చింతపల్లి, చేబ్రోలులను కేంద్ర ప్రాంతంగా చేసుకుని పరిపాలిస్తున్న వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు తన రాజధానిని ధరణి కోటకు మార్చాడు.
- ధరణి కోటలోని **అమరేశ్వర ఆలయం** పేరు మీదుగా ధరణి కోటకు అమరావతి అని నామకరణం చేశాడు.
- అమరావతి అనగా **మృత్యువు లేని ప్రదేశం** అని అర్థం.
- ఈ అమరావతిలోనే గౌతమబుద్ధుడు తొలి కాలచక్ర తంత్రాన్ని నిర్వచించాడు.
- 2006లో ప్రపంచ బౌద్ధ గురువు అయిన దలైలామ అమరావతిలోనే కాలచక్ర తంత్రాన్ని నిర్వహించాడు.
- భారతదేశంలోని వారసత్వ నగరాలను అభివృద్ధి చెయ్యడానికి కేంద్ర ప్రభుత్వం 2016 జనవరి 21న **HRIDAY (Heritage City Development and Augmentation Yojana)** కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనిలో భాగంగా భారతదేశంలోని 12 వారసత్వ నగరాలను రూ.500 కోట్లతో అభివృద్ధి చేస్తారు. ఈ 12 నగరాలలో **అమరావతి** కూడా ఒకటి.
- ఇంతటి చారిత్రిక నేపథ్యం ఉన్న అమరావతి పేరును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని పేరుగా ఎంపిక చేసింది.
- 2015 ఏప్రిల్ 23న ఆంధ్రప్రదేశ్ రాజధాని పేరు అమరావతి అని ప్రకటించారు.
- 2015 అక్టోబర్ 22న అమరావతి నిర్మాణానికి భారత ప్రధాని అయిన నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు.
- ఆంధ్రప్రదేశ్‌లోని 13,000 గ్రామాలు, 3,000 వార్డుల నుండి, అన్ని మతాల పవిత్ర స్థలాల నుండి సేకరించిన మట్టిని, జలాన్ని శంకుస్థాపనలో ఉపయోగించారు. నరేంద్ర మోడీ యమునా నది నుండి నీరు తీసుకొచ్చారు.

Scanned by CamScanner


- శంకుస్థాపన కార్యక్రమం గుంటూరు జిల్లాలోని తుళ్ళూరు మండలంలో గల **ఉద్ధండరాయుని పాలెం** గ్రామంలో జరిగింది.



Location of Capital region within Krishna and Guntur Districts

**అమరావతి నిర్మాణం**

- అమరావతి నిర్మాణం కొరకు 2014 డిసెంబర్ 30న రాజధాని ప్రాంత అభివృద్ధి సాధికార సంస్థ [CRDA (Capital Region Development Authority)] ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షునిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపాధ్యక్షునిగా మున్సిపల్ పరిపాలనా శాఖా మంత్రి అయిన నారాయణ వ్యవహరిస్తారు. CRDA ప్రధాన కార్యాలయాన్ని **విజయవాడలో** నెలకొల్పారు. **చెరుకూరి శ్రీధర్** CRDA ప్రస్తుత కమీషనర్‌గా వ్యవహరిస్తున్నారు.




Scanned by CamScanner

* మూల రాజధాని నిర్మాణం : దీనిని 5 అంచెలలో పూర్తి చేస్తారు.

| అంచె | విస్తీర్ణం (ఎకరాలు) | జనాభా | ఉపాధి |
|---|---|---|---|
| I | 615 | 26,000 | 95,000 |
| II | 995 | 94,000 | 1.6 లక్షలు |
| III | 998 | 99,000 | 1.52 లక్షలు |
| IV | 812 | 29,000 | 1.77 లక్షలు |
| V | మూల రాజధాని నిర్మాణం పూర్తవుతుంది. | | |

**అమరావతిలోని నగరాలు :**

* అమరావతిలో మొత్తం 9 నగరాలను నిర్మించనున్నారు. అవి

  (1) పరిపాలనా నగరం (2) ఆర్థిక నగరం (3) విజ్ఞాన నగరం (4) ఆరోగ్య నగరం

  (5) న్యాయ నగరం (6) పర్యాటక నగరం (7) ఎలక్ట్రానిక్ నగరం (8) క్రీడా నగరం (9) విద్యా నగరం

**ఔటర్ రింగ్ రోడ్డు:**

* అమరావతి నగరం చుట్టూ 210 కి.మీ.ల పొడవున ఈ రింగు రోడ్డును నిర్మిస్తారు.
* కృష్ణా, గుంటూరు జిల్లాలలో 26 మండలాలలోని 89 గ్రామాల మీదుగా దీనిని నిర్మిస్తారు.
* నిర్మాణం పూర్తయితే ప్రపంచంలో అతి పొడవైన ఔటర్ రింగ్ రోడ్డు అవుతుంది.


**NOTE:**

* "అమరావతి కథలు" పుస్తక రచయిత – సత్యం శంకరమంచి
* "అమరావతి ప్రభువు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు" పుస్తక రచయిత – పొత్తూరి వెంకటేశ్వరరావు

Scanned by CamScanner

**3**

# ఆంధ్రప్రదేశ్ ఉనికి - విస్తరణ
# (Existence of A.P. in India)




- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భూగోళంపై 12°41′ ల నుండి 19°07′ ల ఉత్తర అక్షాంశాల మధ్య, 76°50′ ల నుండి 84°40′ ల తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది.
- ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణం – **1,62,760 చ.కి.మీ**

**NOTE:** ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను కలపకముందు రాష్ట్ర విస్తీర్ణం – 1,60,205 చ.కి.మీ.

- ఆంధ్రప్రదేశ్ రాజధాని – అమరావతి

**NOTE:** 2015 అక్టోబర్ 22న అమరావతి శంకుస్థాపన నరేంద్రమోడీ చేతుల మీదుగా నిర్వహించబడింది. దీనిని 217.23 చ.కి.మీ.ల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్నారు.

Scanned by CamScanner

- భారతదేశంలో విస్తీర్ణపరంగా ఆంధ్రప్రదేశ్ 8వ స్థానంలో ఉంది.
- భారతదేశంలో విస్తీర్ణపరంగా ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం - రాజస్థాన్ (3,42,239 చ.కి.మీ)
- భారతదేశ విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణం - 4.9%
- ఆంధ్రప్రదేశ్‌లో గల జిల్లాల సంఖ్య - 13
- కోస్తా ఆంధ్ర - 9 జిల్లాలు

  1. శ్రీకాకుళం 2. విజయనగరం 3. విశాఖపట్నం 4. తూర్పు గోదావరి 5. పశ్చిమ గోదావరి 6. గుంటూరు 7. కృష్ణా 8. ప్రకాశం 9. నెల్లూరు

- రాయలసీమ - 4 జిల్లాలు

  1. అనంతపురం 2. కర్నూలు 3. కడప 4. చిత్తూరు

- కోస్తా ఆంధ్ర ప్రాంతం యొక్క విస్తీర్ణం - 95,469 చ.కి.మీ
- రాయలసీమ ప్రాంతం యొక్క విస్తీర్ణం - 67,291 చ.కి.మీ
- ఆంధ్రప్రదేశ్‌లో విస్తీర్ణంలో అతి పెద్ద జిల్లాలు

  1. అనంతపురం (19,130 చ.కి.మీ) (భారతదేశంలో 7వ పెద్ద జిల్లా)
  2. కర్నూలు (17,658 చ.కి.మీ)
  3. ప్రకాశం (17,626 చ.కి.మీ)

- భారతదేశంలో విస్తీర్ణంలో అతి పెద్ద జిల్లాలు

  1. ఖచ్ జిల్లా (46,652 చ.కి.మీ.) - గుజరాత్
  2. లేహ్ జిల్లా (45,110 చ.కి.మీ.) - జమ్మూ & కాశ్మీర్

  **NOTE:** లఢఖ్ అనేది జమ్ము & కాశ్మీర్‌లో ఎత్తైన పీఠభూమి. ఈ పీఠభూమిలో లేహ్, కార్గిల్ అనే 2 జిల్లాలు ఉన్నాయి.

- ఆంధ్రప్రదేశ్‌లో విస్తీర్ణంలో అతి చిన్న జిల్లాలు

  1. శ్రీకాకుళం (5,837 చ.కి.మీ) 2. విజయనగరం (6,539 చ.కి.మీ)

- భారతదేశంలో విస్తీర్ణంలో అతి చిన్న జిల్లా - మహే జిల్లా (9 చ.కి.మీ.). ఈ జిల్లా కేంద్ర పాలిత ప్రాంతం అయిన పుదుచ్చేరిలోని భాగం. భౌగోళికంగా కేరళ రాష్ట్రంలో ఉంది.
- ఆంధ్రప్రదేశ్‌లో గల ఏకైక భూ పరివేష్టిత జిల్లా (Land locked district) - **YSR కడప జిల్లా**
- భారతదేశంలో గల భూపరివేష్టిత రాష్ట్రాలు - 5

  1. హర్యానా 2. జార్ఖండ్ 3. మధ్యప్రదేశ్ 4. చత్తీస్‌గఢ్ 5. తెలంగాణ

Scanned by CamScanner

| భారతదేశం | ఆంధ్రప్రదేశ్ |
|---|---|
| $8^0 4'$-$37^0 6'$ ఉత్తర అక్షాంశం | $12^0 41'$-$19^0 07'$ ఉత్తర అక్షాంశం |
| $68^0 7'$-$97^0 25'$ తూర్పు రేఖాంశం | $76^0 50'$-$84^0 40'$ తూర్పు రేఖాంశం |

- ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు:

తూర్పు - బంగాళాఖాతం

ఉత్తరం - చత్తీస్‌ఘడ్

ఈశాన్యం - ఒడిషా

పడమర - కర్ణాటక

దక్షిణం - తమిళనాడు

వాయువ్యం - తెలంగాణ

- ఆంధ్రప్రదేశ్‌తో తక్కువ సరిహద్దును పంచుకునే రాష్ట్రం - **చత్తీస్‌ఘడ్**
- ఇతర రాష్ట్రాలలో సరిహద్దు పంచుకునే ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
  1. ఒడిషా - శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి
  2. చత్తీస్‌ఘడ్ - తూర్పు గోదావరి
  3. తెలంగాణ - తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు
  4. కర్ణాటక - కర్నూలు, అనంతపురం, చిత్తూరు.
  5. తమిళనాడు - చిత్తూరు, నెల్లూరు

**ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలు - ఇతర జిల్లాలతో సరిహద్దులు:**

| జిల్లా | | సరిహద్దు గల జిల్లా |
|---|---|---|
| శ్రీకాకుళం (1) | : | **విజయనగరం** |
| విజయనగరం (2) | : | **శ్రీకాకుళం, విశాఖపట్నం** |
| విశాఖపట్నం (2) | : | **విజయనగరం, తూర్పు గోదావరి** |
| తూర్పు గోదావరి (2) | : | **పశ్చిమ గోదావరి, కృష్ణా** |
| కృష్ణా (2) | : | **గుంటూరు, పశ్చిమ గోదావరి** |
| గుంటూరు (2) | : | **ప్రకాశం, కృష్ణా** |
| నెల్లూరు (3) | : | **ప్రకాశం, కడప, చిత్తూరు** |
| చిత్తూరు (3) | : | **అనంతపురం, కడప, నెల్లూరు** |
| కర్నూలు (3) | : | **ప్రకాశం, కడప, అనంతపురం** |
| అనంతపురం (3) | : | **కర్నూలు, కడప, చిత్తూరు** |
| కడప (5) | : | **ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కర్నూలు** |

Scanned by CamScanner

- ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జిల్లాలతో సరిహద్దు పంచుకునే జిల్లా : **కడప జిల్లా (5)**
- అంధ్రప్రదేశ్‌లో తక్కువ జిల్లాలతో సరిహద్దు పంచుకునే జిల్లా : **శ్రీకాకుళం (1)**
- ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద పట్టణం

  1. **విశాఖపట్టణం (540 చ.కి.మీ)**   2. **విజయవాడ (62 చ.కి.మీ)**
- భారతదేశంలో అతిపెద్ద మెట్రోపాలిటన్ ప్రాంతం : నేషనల్ క్యాపిటల్ రీజియన్ (NCR) (34,144 చ.కి.మీ.). ఢిల్లీ మరియు ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలలో విస్తరించి ఉంది.
- భారతదేశంలో విస్తీర్ణంలో అతి పెద్ద పట్టణం : ఢిల్లీ (1484 చ.కి.మీ.)

  **NOTE:** భారతదేశ రాజధాని అయిన న్యూ ఢిల్లీ అనేది ఢిల్లీ మెట్రోపాలిటన్ ప్రాంతంలోని ఒక చిన్న భాగం మాత్రమే. దీని విస్తీర్ణం : 42.7 చ.కి.మీ.
- భారత ప్రామాణిక రేఖాంశం అయిన 82 $1/2^0$ ల తూర్పు రేఖాంశం 5 రాష్ట్రాల మీదుగా వెళ్తుంది. అవి

  1. ఉత్తరప్రదేశ్   2. మధ్యప్రదేశ్   3. చత్తీస్‌ఘడ్
  4. ఒడిషా   5. ఆంధ్రప్రదేశ్
- ఈ రేఖాంశం ఆంధ్రప్రదేశ్‌లోని **విశాఖపట్నం, తూర్పు గోదావరి** జిల్లాల మీదుగా వెళ్తుంది.
- కర్కట రేఖ (23 $1/2^0$ ల ఉత్తర అక్షాంశం) భారతదేశంలో 8 రాష్ట్రాల మీదుగా వెళ్తుంది. అవి

  1. మిజోరాం   2. త్రిపుర   3. పశ్చిమ బెంగాల్   4. జార్ఖండ్
  5. చత్తీస్‌ఘడ్   6. మధ్యప్రదేశ్   7. రాజస్థాన్   8. గుజరాత్
- **కర్కటరేఖ ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళ్ళదు.**

**NOTE:**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం–2014 ఆమోదించబడిన తేదీ : 2014 మార్చి 1. ఈ చట్టం 2014 జూన్ 2 నుండి అమలులోకి వచ్చింది.
- **2014 జూలై 11**న ఈ చట్టానికి సవరణ చేసి తెలంగాణ రాష్ట్రంలోని 7 పోలవరం ముంపు మండలాలలో 4 మండలాలను తూర్పు గోదావరి, 3 మండలాలను పశ్చిమ గోదావరి జిల్లాలలో విలీనం చేశారు.
- తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేసిన మండలాలు

  1. చింతూరు   2. కూనవరం   3. వర రామ చంద్రాపురం   4. భద్రాచలం
- భద్రాచలం మండలంలోని 73 రెవెన్యూ గ్రామాలను, 21 గ్రామ పంచాయితీలను విలీనం చేసి, భద్రాచలం రెవెన్యూ గ్రామాన్ని మినహాయించారు.
- పశ్చిమ గోదావరి జిల్లాల్లో విలీనం చేసిన మండలాలు

Scanned by CamScanner

1. వేలేరుపాడు 2. కుకునూరు 3. బూర్గంపాడు

- బూర్గంపాడు మండలంలోని 6 రెవెన్యూ గ్రామాలను, 4 గ్రామ పంచాయితీలను విలీనం చేశారు.
- ఆంధ్రప్రదేశ్ విలీనం చేసిన పోలవరం ముంపు మండలాలన్నీ ఖమ్మం జిల్లాల్లో ఉన్నాయి. మొత్తం మీద తెలంగాణలోని 211 గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం అయ్యాయి.

Scanned by CamScanner